# మారేడుమిల్లిలో సారా ప్యాకెట్లు దగ్ధం

మారేడుమిల్లి, సెప్టెంబరు 8 (న్యూస్‌టుడే): రైతు కూలి సంఘ కార్యకర్తలు, గిరిజనులు శుక్ర వారం నాడు, మారేడుమిల్లిలో అక్రమంగా అమ్ముతు న్న 1500 సారా ప్యాకెట్లను 150 లీటర్ల నాటుసారాను దగ్ధంచేశారు. 200 మంది ఊరేగింపుగా వచ్చి ఆ ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని అనంతరం మారేడ మిల్లి ప్రధాన సెంటరులో వాటిని దగ్ధంచేశారు. ఈ కార్యక్రమం అనంతర సారా వ్యాపారం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని నినాదాలుచేస్తూ తిరిగి ప్రదర్శన జరిపారు. ఈ కార్యక్రమానికి రైతుకూలి సంఘ నాయకుడు, కుందాడ సర్పంచ్ శ్రీ సూర్యనా రాయణరెడ్డి అధ్యక్షత వహించారు. శక్తి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధిగా శ్రీ కర్ణయ్య పాల్గొన్నారు.